1978


రామకృష్ణా సినీ స్టూడియోస్
వారి వర్ణచిత్రం
శ్రీ రామ పట్టాభిషేకం
కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: యన్.టి.రామారావు బి.ఎ.

• తారాగణం •

విశ్వవిఖ్యాత నటసార్వభౌమ, నటరత్న,

డాక్టర్ **యన్. టి. రామారావు,**

రామకృష్ణ * సత్యనారాయణ * ప్రభాకరరెడ్డి * శ్రీధర్

అర్జా జనార్ధనరావు * త్యాగరాజు * చలపతిరావు * రాజారావు

మారుతి సుబ్బారావు * శేషయ్య * మల్లాది

జమున * సంగీత * కాంచన

పుష్పలత * సాయికుమారి * సూర్యకాంతం * మంజుభార్గవి * హలం

డిస్ట్రిబ్యూటర్స్

ఆంధ్ర :
విజయ పిక్చర్స్

నైజాం :
శ్రీ నేషనల్ ఆర్టు పిక్చర్స్

సీడెడ్ :
శ్రీ ఫిలిమ్స్

—: కథా సంగ్రహం :—

పరమాత్ముని అవతారములు అనేకములు. అవతారానికి కారణం "పరిత్రాణాయ సాధూనాం, వినాశాయ చ దుష్కృతాం — ధర్మ సంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే" అని శ్రీకృష్ణ పరమాత్ముడే చెప్పాడు — కాని శ్రీ రామావతారంలో ఒక విశిష్టత వుంది. "రాము వంటి కొడుకు, భరత సౌమిత్రుల వంటి తమ్ములు, సీత వంటి భార్య వసుధనెందును లేరు లేరంచు ముందు యుగముల పురుషులు తలలూప వలెనన్న" ఆశయంతో ఆచరణరూపేణ ఆదర్శమూర్తి అయ్యాడు.

సుగుణాభిరాముడైన శ్రీరాముని పట్టాభిషిక్తుని చేసి తాను వానప్రస్థాశ్రమ ధర్మం పాటించాలని సంకల్పించిన దశరథ మహారాజు తన వాంఛను సభలో ప్రకటిస్తాడు. అయోధ్యనగరం ప్రజోత్సాహంతో కళ కళలాడుతుంది. కైకేయి దాసియగు మంథర ఓర్వలేక ఉత్సాహభరితమైన కైకేయి మనసు కలుషితం చేస్తుంది. దేవాసుర సంగ్రామ సమయమున దశరథ మహారాజు కైకకు యిస్తానన్న రెండు వరాలను ఇప్పుడు కోరుకుంటుంది. అవి ఒకటి భరతుడు పట్టాభిషిక్తుడు కావాలని — రెండు శ్రీరాముడు పదునాలుగేళ్ళు వనవాసం వెళ్ళాల్సి. సరస్వతీదేవిచే ఆవహితమైన కైక తన భర్తను వరాలడుగుతుంది. సత్యవాక్య పరిపాలనా బద్ధుడైన దశరధుడు నేల గూలిపోతాడు — కైక శ్రీరాముని రప్పించి వరాల సంగతి తెలియజేస్తుంది. పితృవాక్య పరిపాలనమే పరమధర్మమని శ్రీరాముడు వనవాసం బయలుదేరుతాడు. పతినెడబాయని సతియగు సీతయు, కూరిమి తమ్ముడగు లక్ష్మణుడును అతన్ని అనుసరిస్తారు.

గుహుడు శ్రీరాముని ఎదుర్కొని రాతిని నాతిని చేసిన పాదములను కడిగిన పిదపనే నావలో అడుగు పెట్టమంటాడు. శ్రీరాముడు గుహునికి పరిష్వంగనా భాగ్యం ప్రసాదిస్తాడు. సీతారామ లక్ష్మణులు గుహుని నావలో గంగనుదాటి చిత్రకూటం చేరుకుంటారు. పుత్రశోకం భరించలేక దశరధుడు దివంగతుడవుతాడు.

భరతుడు వచ్చి తల్లిని దూషించి, శ్రీరాముని వేడి తెచ్చి పట్టాభిషిక్తుడినిచేస్తానని శపథంచేసి చిత్రకూటమునకు

[illegible] *

బయలుదేరుతాడు. భరతుడు శ్రీరాముని అయోధ్యకు తిరిగి రమ్మని ప్రాధేయపడతాడు. చివరికి వశిష్ఠమహర్షి సూచన మేరకు శ్రీరామ ప్రతినిధిగా రాజ్యభారం వహించటానికి విధిలేక అంగీకరించి శ్రీరామ పాదుకలను గ్రహించి శిరమున మోసి అయోధ్యకు మరలుతాడు.

సీతారామలక్ష్మణులు అత్రి మహామునినీ, మునిపత్నియగు అనసూయాదేవిని దర్శించి ఆశీస్సులుపొంది, పంచవటికి చేరుతారు. అచట రావణుని సహోదరియగు శూర్పణఖ రామునిపై వలపుగొని లక్ష్మణునితో ముక్కు, చెవులు కోయబడి లంకకు మరలి లంకేశ్వరుని రెచ్చగొడుతుంది.

రావణుడు మారీచుని మాయలేడి రూపమున పంప, సీత కోరికను చెల్లించడానికి రాముడు లేడిని వెంబడిస్తాడు. మాయా మృగరూపియగు మారీచుడు శ్రీరాముని కంఠధ్వనితో "హా లక్ష్మణా" అని కేకవేసి హతుడవుతాడు. కేకవిన్న సీత భీతయై నిష్ఠురోక్తులాడి లక్ష్మణుని రాముని వద్దకు పంపిస్తుంది. అదనుజూచి రావణుడు జంగము రూపమునవచ్చి భిక్షగోరి సీత లక్ష్మణరేఖను దాటి వచ్చునట్లుచేసి భూభాగంతో సహా ఆమెను లంకకు తీసుకువెళ్తాడు. ఆకాశమార్గమున జటాయు రావణునితో పోరాడి రెక్కలు విరిగి పడిపోతుంది. సీతాన్వేషితులై వచ్చిన రామలక్ష్మణులు జటాయుకు మరణసంస్కారముచేసి ముందుకువెళ్తారు. భక్తశబరికి శ్రీరాముడు దర్శనమిచ్చి భక్తితో ఆమె యొసగిన ఎంగిలిఫలముల నారగించి ప్రయాణం సాగిస్తారు.

హనుమంతుడు శ్రీరామ లక్ష్మణులకు సుగ్రీవునికి పరిచయం చేస్తాడు. శ్రీరాముడు సుగ్రీవమైత్రి నంగీకరించి వాలిని వధించి సుగ్రీవుని రాజ్యపట్టాభిషిక్తుని చేస్తాడు. సీతాన్వేషణకై వానరులు బయల్దేరతారు. హనుమంతుడు శ్రీరాముని అంగుళీయకమును స్వీకరించి సముద్రాన్ని ఉల్లంఘించి లంకను ప్రవేశిస్తాడు. అశోకవనంలో వున్న సీతకు రామాంగుళీయకాన్నొసగి ఆమె వద్దనుండి ముద్రికను గైకొని లంకాదహనం చేసి మరలివచ్చి శ్రీరామునికి వృత్తాంతం తెలియజేస్తాడు. శ్రీరాముడు సముద్రముపై వారధిని నిర్మించి వానరసైన్య సమేతంగా లంకలో ప్రవేశిస్తాడు?

వార్తవిన్న రావణుడు యుద్ధసన్నాహాలకు తన పరివారమును పురిగొల్పుతాడు. వారింప ప్రయత్నించిన సోదరు

డైన విభీషణుని రాజ్యమువిడిచి వెళ్ళిపొమ్మని ఆజ్ఞాపిస్తాడు విభీషణుడు శ్రీరాముని చెంతకువచ్చి శరణాగతుడవుతాడు. శ్రీరాముడతన్ని లంకాధిపతిగా ప్రకటిస్తాడు. యుద్ధానికి ముహూర్త నిర్ణయం రాముని విన్నపం గౌరవించి వేద వేదాంతపారంగత బ్రాహ్మణోత్తముడగు రావణుడేచేస్తాడు.

యుద్ధంలో ముందు రామబాణమునకు కుంభకర్ణుడు హతుడౌతాడు. అజేయుడగు ఇంద్రజిత్తు మాయయుద్ధంచేసి, మాయ సీతను ఖండించి తుదకు లక్ష్మణుని బాణమున కెర యౌతాడు.

తదుపరి కారణజన్ముడైన రావణునికి శ్రీమన్నారాయణుని అపరావతార మూర్తియగు శ్రీరాముని బాణప్రయోగంతో ముక్తి లభిస్తుంది.

శత్రురాజ్యంలో బంధితురాలైన సీత శీలాన్ని ప్రజలు శంకించటానికి అవకాశం యివ్వడు శ్రీరాముడు. సీత అగ్ని ప్రవేశంచేసి పవిత్రురాలనిపించుకున్న తర్వాతనే ఆమెను స్వీకరిస్తాడు. సీతారామ లక్ష్మణులు, స్నేహితబృంద సమేతులై అయోధ్యకు తిరిగివస్తూ నందిగ్రామంలో భరతుని కలుసుకుంటారు.

శ్రీరామపట్టాభిషేకం సమస్తలోక కల్యాణప్రదంగా వైభవంగా జరిగిపోతుంది – సీత వామభాగము నలంకరింప భరత లక్ష్మణ శత్రుఘ్నులు ఛత్రచామరములతో ప్రక్కన నిలువ హనుమంతుడు పాదముల దరి సేవించియుండ శ్రీరామ పట్టాభిషేక దృశ్యం ఆనందదాయకమేగాక జన్మసాఫల్యం కూడా.

* పాటలు - పద్యాలు *

శ్లోకం 1　　పాడినవారు :
బాలసుబ్రహ్మణ్యం

శ్రీరామచంద్రశ్శ్రిత పారిజాతః
సీతా ముఖాంభోరుహ చంచరీకః
సమస్త కళ్యాణ గుణాభి రామః
నిరంతరమ్ మంగళ మాతనోతుః

రచన :　　పాట 1　　పాడినవారు :
డా॥ దేవులపల్లి　　బాలసుబ్రహ్మణ్యం,
కృష్ణశాస్త్రి　　సుశీల బృందగానం

రాజౌనట మన రాముడే
రాముడు సీతారాముడే
ఇక అయోధ్యే వైకుంఠపురి
మన సీతారాముడే శ్రీహరి　　॥రాజౌనట॥

ఏనాడైనా యిచ్చేనా
యిన్నిన్ని పచ్చని ఆకులూ ఈ మాకులు
ఏనాడైనా యిచ్చేనా
యిన్నిన్ని వెన్నెల పూవులు ఈ తీగలు
నవరత్నాలే రాసులు తెంది
నక్షత్రాలే కోసుకురండి
తోరణాలకు, ముగులకూ
హారాలకు, పందిళ్ళకూ　　॥రాజౌనట॥

మేటి కొండపై కొలువుండే
మేఘంలా శ్రీరామచంద్రుడు
మేఘంలా మిరుమిట్లు
గొలుపు మెరుపల్లే సీతాదేవి
పట్టపుటేనుగు అంబారీలో
పట్టణమున ఊరేగుతుంటే
ముసలిరాజు గరవం చూడాలి
ముగ్గురమ్మల మురిపెం చూడాలి
గురువుల గొప్పదనం చూడాలి
అందరము ధన్యులము కావాలి　　॥రాజౌనట॥

పద్యం 1

రచన : పానుగంటి

పాడినవారు: బాలసుబ్రహ్మణ్యం

సీ॥ చిదిమినఁ బాల్గాఱు చెక్కుటద్దములపై
జిలిబిలి చిఱునవ్వు లొలయువాఁడు
కాళ్ళగజ్జెలు గల్లుగల్లు మనంగ నం
దటి కను ల్చల్లగాఁ దిరుగువాడు
బుడిబుడి నుడువులఁ బూర్వభూపాల గా
థల నేను గుడుగుచోఁ బలుకువాఁడు
రాఘవా! ముద్దియరా! యన్న నెగిరి గం
తిడుచు హాయిగఁ గౌఁగిలించువాఁడు

గీ॥ నట్టి పదునాలుగేఁడుల బొట్టెనెట్టు
లసుర భీకర వనసీమ కంపువాఁడ
ననుచు నేడ్చితి నెప్పుడో యపుడు; మఱల
నిపుడు నీ మ్మూలమున నట్టు లేడ్చుచుంటి

పద్యం 2

రచన : పానుగంటి

పాడినవారు : సుశీల

సీ॥ సర్వమంగళగుణ సంపూర్ణుఁ డగు నిన్ను
నరుఁడు దేవునిఁగాఁగ నరయుఁగాత!
రామనామము భవస్తోమభంజన దివ్య
తారకనామమై తనరుఁగాత!
పదికొంపలులేని పల్లెనైనను రామ
భజన మందిర మొండు వరలుఁగాత!
కవులెల్ల నీ దివ్యకథ నెన్నొ రీతులఁ
గొనియాడి ముక్తిఁ గైకొండ్రుగాత!

గీ॥ ఎట్టివ్రాతయు శ్రీరామ చుట్టఁబడక
వ్రాయఁబడకుండుఁగావుత! రామవాక్య
మనినఁ దిరుగని దని యర్థమగునుగాత
రామ! రామ! రామా! రామ! రామ! రామా!

రచన, పద్యం 3 పాడినవారు :
పానుగంటి రామకృష్ణ

సీ॥ పాపఫలాంతమై భవభావ మూనక
పుణ్యకాననమునఁ బోవుమనియె
బహుజనపాలనభార మొందక సూక్ష్మ
ముగ నొక్క పొట్టనోముకొను మనియె
ధరణీప్రపాలనోత్తర మైహూనతమౌ
మునివృత్తి నిప్పుడే పూను మనియె
నెన్నటికైన నదేకాని యిది యుండ
దదె వేగఁ జూచుకొమ్మంచుఁ బలికె

గీ॥ నట్టి కరుణార్ద్రచిత్త యైనట్టితల్లి
ఋణ మెటుల దీర్చుకొందు నం చేను జింత
పడ నటికెద నసుచు దీవ్రపడెద వీవు
తమ్ముడా! యిది కీర్తిపదంబె నీకు.

రచన పాట 2 పాడినవారు :
డా॥ దేవులపల్లి కృష్ణశాస్త్రి బాలసుబ్రహ్మణ్యం

ఈ గంగ కెంత దిగులు
ఈ గాలి కెంత గుబులు
కదలదయా_రామా_నా
హృదయంలా నావ
వడి దుడుకుల సంసారపు
కడలులకే తారకుడవు
నీకు గుహుడు కావాల - రామా
ఈ కొద్దిపాటి ఏరుదాటి ॥ఈ గంగ॥

నిదురపోను కను మూయను
ఎదురు తెన్ను చూస్తూ, పదు
నాలుగేండ్లపైన క్షణం బ్రతుకను సుమ్మీ
ధన్యుడవు గదయ్యా, తమ్ముడా, లక్ష్మణా
భద్రమయా శ్రీరామభద్రునకు, సీతమ్మకు.
భద్రము సుమ్మా మన వదినెగారికి, అన్నకు.

రచన : పద్యం 4 పాడినవారు :

పానుగంటి రామకృష్ణ

సీ॥ స్థిరమైన నడపడి నరులకందరకును
వలయును రాజ్యచాపల్యమునను
నే దంద్రిమాటను నిరసింప లోకులు
పరిహసింపవలె? రామువంటికొడుకు
భరత సౌమిత్రులవంటి తమ్ములు సీత
వంటి భార్యయు, లేరు వసుధ నంచు
ముందు యుగంబుల బురుషులు తలలూప
వలదె? యీ రీతిని వారు నడచు

గీ॥ కానవలదె కష్టసుఖములు మనకు శాశ్వ
తములె? పదునాలుగేడులు దాట దిరిగ
రానె? ధరను బాలింపనె? దానినంత
వఱకు దయ నీవు బాలింపవలదె? తండ్రి!

రచన : పాట 3 పాడినవారు :

డా॥ దేవులపల్లి కృష్ణశాస్త్రి రామకృష్ణ

అన్నా – నిజమేనా – అన్నా
ఇంత భాగ్యమీ భరతుని దేనా
ఎవరికి దొరికినదీ వరము
దేవేంద్రునికా? ఆ బ్రహ్మకా? ॥అన్నా॥

ప్రభువు పదకముల పరిమళములతో
పాదు కలీతలకొలువౌనా
సురులు, మునులు అర్పించే పూజా
సుమములు యిక యిట కురిసేనా?
ఎంత ప్రాభవం...? ఈ మహావరం
ఎటు మోయుదునో గాని ఆ మేటి
శక్తి నీవే ఈయాలి ॥అన్నా॥

మరలి నా అన్న అయోధ్యలో
అడుగు పెట్టువరకు
అరగడియైనా దింపను
అంతవరకు శ్రీ పాదుక రాజ్యం
ఆపైన శ్రీరామ రాజ్యం.

రచన : పాట 4 పాడినవారు :
డా॥ దేవులపల్లి కృష్ణశాస్త్రి జానకి

లతలాగా ఊగే ఒళ్ళు - జతకోసం వెతికే కళ్ళు
ఎన్నాళ్ళు...?...ఎన్నాళ్ళు...?
చూడరా, యిటు చూడరా
ఓ సుందరాతి సుందరా - నిన్నే
చూచేవి వుంటాయి చూచీ
చూడని వుంటాయి - దాచేవి వుంటాయి.
దాచిన దాగని వుంటాయి - పూచే ప్రాయపు వాకిటిలో
దోబూచులాడతాయి ॥లత॥

మగకాని కెంతసీటు - వలరేసి కెంతగోటు
మగనాలి లేదునీకు - మగడసలేలేడు నీకు
మనకిద్దరికీ జోడు - మదన దేవుడౌతాడు ॥లత॥
ఒక్కసారి ఈ కెమ్మోవిరుచి
మరిగితివా మరి వదలవు
ఒక్కసారి ఈ తామరతూండ్లకు
చిక్కితివా మరి కదలవు
వదలని కదలని మదవతి పొంగు
మగసిరి కదియే విందు
మరి రారా, అహ రారా, అబ్బ రారా, ఊ(...రా,

రచన : పాట 5 మొదటిభాగం పాడినవారు :
డా॥ దేవులపల్లి కృష్ణశాస్త్రి రామకృష్ణ

విందురా వినగలరా
విన్న విన్న కన్నీరుకారునే
ఎన్నదేని సుఖమేని ఎరుగని
సీతారాముల కరుణ కధ ॥విందురా॥

ఎంత ధీరుడు ఎంత దయాళుడు
యింతి బాసినపుడైన నా
సుంత కంటతడి రానీడు
గుక్కెడు ప్రాణం తనకై విడిచిన
పక్షికోసమే పరితపించెను
అశ్రు తర్పణముతో రామయ్య
అగ్ని సంస్కార మొనరించె

రచన : పాట 6

డా॥ దేవులపల్లి కృష్ణశాస్త్రి

ప్రతికొండ నాతో కలిసి రామాయని పిలిచేను
ప్రతి యేరూ నాపైకెరిగి రాయని అరచేను
రావా నా శ్యామ మేఘస్వామీ! రావా!
యీ ముసలి బొందెనుండి కాస్త ఉసురు
ఎగిరిపోకముందే రావా! యీ ముసలి బొందిలో

వచ్చేరా నా తండ్రులు - విచ్చేశారా బంగారు కొండలు
ఈ శబరిపుణ్యం పండిందానేటికి - రండయ్యా, రండయ్యా
యిదిగో యిటు నా రామయ్యా-మెత్తని చివురులు పరిచేను
యిటు రావయ్యా చిన్నయ్యా ఆకులు తిన్నెలు ఉంచేను
ఎంత అలసివచ్చారో - యివి మంచితొరిపిన మంచి తేనేలు
యివి అరమగ్గిన పళ్ళు - ఆరగింతువని ఏరి ఏరి ఏరి
కరువుదీర ఆ మూర్తిని జూసి చూసి
నాలో ఆ దివ్యరూపం నింది నింది
వర మేది అడుగను సమ్మా - పదముల పడిపోతానంతే.

రచన : దండకము పాడినవారు :

డా॥ కొండపీటి వెంకటకవి — బాలసుబ్రహ్మణ్యం

శ్రీ సచ్చిదానంద సంధాయకా
వేద వేదాంత విద్యా జగన్నాయకా
అండపిండాండ బ్రహ్మాండ నిర్ణిద్రతేజా
మహీకృతాంభోజా
సహస్ర మార్తాండ సంకేశకాంతి స్వరూపా
చతుర్వేద రూపా - చదుర్వ్యూహాంధారీ
మురారీ, ముకుందా సందానంద సౌమిత్రి సంసేవితా
మౌని సంభావితా - పాద దాసానుదాసుండ
నీ రాకకై నిర్నిమేషంబుగా వేచియున్నాడ
పీదారినే కాచి వున్నాడ ఓ దేవా
కటాక్షించి ఈ సేవకుం బ్రోవవా
చిద్విలాసా - హృషీకేశ మాంపాహి, మాంపాహి
మాస్వామి శ్రీరామచంద్రప్రభో నమస్తే నమస్తే
నమస్తే పునస్తే నమః

రచన: పాట 8 రెండవభాగం పాడినవారు
డా॥ దేవులపల్లి కృష్ణశాస్త్రి రామకృష్ణ

అటలంకలోన అశోకవనిలో
అసురేంద్రుడుంచె జనకనందినిని
రామచంద్రుని రమణిని కటకటా
వికటాసురీ పరివృత సీత
వల్లదోక మెతుకేసి తల్లి
వల్లదోక కునుకు స్వామి
మూర్తిని తనలో నింపి స్వామి
నామమే జపియించు నిష్ఠుర
తపస్విని ఆ నిఖిలలోక జనని ॥విందురా॥

ఆ కడలి పాయనీకెంత – అరికృతాంత హనుమంత
ఎగురు ఎగురు ఏది ఎగురు – జయము సుమీదకుమారా
జయము మహావీరా – ఒక్క అడుగు యీ కొండకొమ్మపై
ఒక్క అడుగు ఆ లంఖిణి తలపై ఎదుగు ఎదుగు
సూర్యమండలం నీకు కిరీటం చుక్కలగమి, నీ మణిహారం.

ఆ లంకలో ఆటనగరులో
ఆలరు పానుపున అరిపేటిని
అసురేశ్వరుని రాణిని
అవని సుతయని పొరబడి
తన పాపపు తలపుకు సిగ్గుపడి
అంతలోని శ్రీరామ నామ జపమాచరించి
పరుగిడె అశోకవనికి పావని ॥విందురా॥

అమ్మా అమ్మా అని పిలిచి
సీతమ్మకేల ముద్రనుంచె
అద్దుకొని చెక్కిలికి మరీ మరీ
ఆపుకోలేదు ఆనందాశ్రువులు
దేవి తన చూడామణిని
గురుతుగా స్వామి కిమ్మని
యిచ్చి చనుమయ్యా – హనుమయ్యా
అనుచు సెలవిచ్చె ॥విందురా॥

రచన : పాట 5 మూడవభాగం పాడినవారు శ్రీరాములకు వైరులు లేరు

డా॥ దేవులపల్లి కృష్ణశాస్త్రి రామకృష్ణ దాశరధీ - దయాశరధీ

ఇంద్రజిత్తు మాయదారి
ఎదురులేని బ్రహ్మాస్త్ర మేసి
కపిని బట్టి కట్టి నిలిపె
తండ్రిగారి కన్నెదుట
లీలగ, అవలీలగ
తన వాలమ్మును పెంచి
అది నీ నవరత్న పీఠి
యిది ఒక కపితోక గద్దె
అని పకపకా నవ్వేను
శ్రీ ఆంజనేయ మూర్తి

నా మాట వినవు - నీ మంచె నెరుగవు
నీ పదితలలు - అందానికా మన
తండ్రి పదధూళి నదుము - మన
తల్లి నట విడచిరమ్మ

హుంకరించి దశకంఠుడు
కింకరులకు ఆనతిచ్చె
అంటించు మానె బోసి
చిచ్చు ముచ్చుతోక కుచ్చు

ఆంజనేయుడొక్క ఆటగా
ఆ నగం పై కెగసి
మేడమీద, మిద్దెమీద
వాడ వాడ, వీడు వీడు
ఛర ఛరమని చుర్రుమని
పెట పెటమని ఫెళ్లుమని -
కోటి అగ్ని జిహ్వాకలు -
కోటి అగ్ని ఫణములా -
రాకాసుల కాష్ఠంలా
లంకాపురి దహియించె

రచన : పద్యం 5 పాడినవారు :
డా॥ నారాయణరెడ్డి రామకృష్ణ

ఏడి నా సౌమిత్రి ఏడన్న తల్లికి
ఈ వార్త ఎట్లు వచింపువాడ
పద్నాలుగేళ్ళగ్రా పతికై నిరీక్షించు
ఊర్మిళకే బదులొసగువాడ
రామలక్ష్మణులను నాలుబంధము
తెంచి శిరసెత్తికొని ఎట్లు తిరుగువాడ
నను నడిపించిన నా తమ్ముడా
నిన్ను వీడి ఏరీతి జీవించువాడ

సతినిమిత్తము తమ్ముని చంపుకున్న
పరమ దౌర్భాగ్యుడీ రామ భద్రుడన్న
నింద భరియించి నేనెట్లు నిల్చువాడ
అయ్యో! నాజన్మకిదియేన అంత్యఫలము.

రచన : పద్యము 6 పాడినవారు :
డా॥ నారాయణరెడ్డి బాలసుబ్రహ్మణ్యం

కోతిమూకల [illegible] పయ్యమున [illegible]
రా అనంత దిగ్గిగంత విశ్రాంత సందీప్త విక్రమాఢ్యు డీ
రావణుండని అరయదొక్కో సరియ పరికించని
దేమోచిరుత వయసుకాన ధర్మమ్ము మును నీవే బాణమేయ

రచన : పాట 7 పాడినవారు :
డా॥ నారాయణరెడ్డి సుశీల

ఆలపించనా, ఈ వేళ
మధురస్మృతులే
హృదిని మీటగా
శ్రీలంకేశుని జీవన కావ్యం ॥ఆలపించనా॥

అపులస్త్య వంశాంభోధి శశియై
కైకసి కడుపున జన్మించి

ఒక్కొక్క శిరమును హోమాగ్నిలో వ్రేల్చి
చతురాననునే మెప్పించి
సురగరుడోరగ మరుద్యక్షకి
న్నెర విద్యాధర రుద్ర గణముచే
మరణ నొందని
వరములు పొందిన
అసురాధీశ్వరు అజేయగీతం ॥ఆలపించనా॥

తల్లి పూజించు సైకత లింగం
తరగల పాలైన తావగచి
ఆ భవుని అర్చించి ఆత్మలింగమును
సాధించి జననికి అర్పించి
శత పత్రేక్షణ చంద్రవదన చం
చీరక చికురను మండోదరిని
సరసత మెరయగ పరిణయ మాడిన
రసికరాణ్మౌళి విలాసగీతం ॥ఆలపించనా॥

కైలాసాచల మూలమునే భుజ
దర్ప మొప్పగా పెకలించి
త్రిభువ కంపన భయద రావమున
రావణ బిరుదము ధరియించె
ప్రేగులనే రుద్రవీణ
తీగలుగా మ్రోగించి
పరమేశ్వర కరుణా కటాక్షమును
బడసిన భక్త శిరోమణి గీతం ॥ఆలపించనా॥

నిఖిల సురాసుర నికర భయంకర
నిజ శౌర్యాభరణా జయహో - జయహో
మహిత నవగ్రహ సోపానస్థిత
మానిత శుభచరణా జయహో - జయహో
లంకాపుర వర పంకేరుహ
పద బంభరా జయహో జయహో
చారణ ఖేచర గంధర్వగీతుల
స్తుతులందిన సార్వభౌముని గీతం ॥ఆలపించనా॥

అది యెంతటి దుర్దినమో యేమో
ఆ మహనీయుని మతి చెదరెను
పరమ పునీతను, శ్రీరాముని సీతను
హరియించి లంకలో చెరనిడెను.

శ్లోకం 2 పాడినవారు:

బాలసుబ్రహ్మణ్యం

ఓంకార సంజాత
సమస్త వేద పురాణ పుణ్యాగమ పూజిత
ఓంకార రూప ప్రియదర్శనాయ
ఓంకార రూపాయ
నమఃశ్శివాయః ఓం నమశ్శివాయః

రచన: పద్యం 7 పాడినవారు :
సముద్రాల బాలసుబ్రహ్మణ్యం

ఎఱుగుదు పద్మబాంధవ కులేశుడు పరేశ జనాధు దౌటయే
నెఱుగుదు మున్న యిందిర మహీసుతయై తలరారు సీతగా
ఎఱుగుదు నీకు రాఘవ మహోన్నత చేత పరాక్రమంబు, ని
పెరిగియు ముక్తి బొందగ అభీష్టము గల్గవనింతా చేసితిన్.

శ్లోకం 8 పాడినవారు:
రామకృష్ణ

వామే భూమి సుతా
పురస్తు హనుమాన్
పశ్చాత్ సుమిత్రా సుతః
శత్రుఘ్నో భరతశ్చ
పార్శ్వ దళయోః
వాయువ్య కోణేషుచః
సుగ్రీవశ్చ, విభీషణశ్చ
యువరాట్తారాసుతో
జాంబవాన్ మధ్యే
నీల సరోజ కోమల రుచిం
రామం భజేశ్యామలం

శ్రీరామచంద్రః శ్రిత పారిజాతః
సీతాముఖాంభోరుహ చంచరీకో
నసమస్త కళ్యాణ గుణాభిరామ్యః
నిరంతరం మంగళ మాతనోతు

టెక్నిషియన్స్

ప్రొడ్యూసర్, డైరెక్టర్, కథ, స్క్రీన్‌ప్లే :
డాక్టర్ యన్. టి. రామారావు

సంభాషణలు :
కీ. శే. సముద్రాల

పాటలు :
దేవులపల్లి, సి. నారాయణరెడ్డి

సంగీతం :
పెండ్యాల

ప్లేబాక్ :
సుశీల, యస్. పి. బాలసుబ్రహ్మణ్యం, రామకృష్ణ

ఆర్టుడైరెక్టర్ :
కె. యస్. ఆర్. మూర్తి

ఫొటోగ్రఫీ :
యమ్. ఏ. రహిమాన్

ఎడిటర్ :
జి. యస్. జోషి

డ్యాన్సు డైరెక్టర్ :
వెంపటి సత్యం

ప్రొడక్షన్ కంట్రోలర్ :
యన్. హరికృష్ణ

స్టూడియో :
రామకృష్ణ సినీ స్టూడియోస్, హైదరాబాద్

లేబరేటరీ :
జెమినీ కలర్ లేబొరేటరీ

శ్రీ గాయత్రీ ప్రెస్, సత్యనారాయణపురం, విజయవాడ-11, ఫోన్ : 77064.